
# బడిపంతులు

గోగిశెట్టి చెంచు మోహన్ నాయుడు



**నెలాఖరు కావడంతో బతకలేని బడిపంతులు ఉద్యోగం చేస్తున్న నాకు, కొంత డబ్బు ఎవరి దగ్గరైనా చేబదులుగా తీసుకోవలసిన అవసరమొచ్చింది. ఈ నెలంతా పెళ్లిళ్ల సీజన్ అవడం వలన పెళ్ళిళ్ళకు హాజరవడం, చదివింపులు, ఇంటికి బంధువుల రాకపోకలతో ఖర్చులు పెరిగి నా నెలసరి బడ్జెట్ అంతా తల్లక్రిందులైంది.**

రేపు విజయవాడలో మరో ముఖ్యమైన బంధువుల ఇంట్లో పెండ్లి ఉంది. ఫ్యామిలీతో తప్పక హాజరవ్వాల్సిన పెళ్ళి. కనీసం వెయ్యి రూపాయలైనా కావాలి. ఎవరి దగ్గరన్నా చేబధులు తీసుకుని, ఒకటో తేదీన జీతాలు తీసుకొని ఇచ్చేస్తే సరిపోతుంది. అయితే డబ్బులు ఎవరిని అడగాలా అని ఆలోచించగా, వెంటనే నా ఫ్రెండ్ రామారావు గుర్తొచ్చాడు. వాడి దగ్గరైతే డబ్బు పుష్కలంగా ఉంటుంది. వెంటనే పని జరిగిపోతుందనుకొని వాడింటికి బయలుదేరాను.

రామారావు, నేను ఒకే ఊరివాళ్ళం. చిన్నప్పటినుండి స్నేహితులం. ఒకటో తరగతి నుండి బి.యిడి దాకా కలిసే చదువుకున్నాం. 1994 డి.యస్.సిలో ఒకేసారి ఇద్దరం టీచర్లుగా సెలక్టయి ఒకే మండలంలో పని చేస్తున్నాం.

రామా:రావు మహాముదురు. మాటకారి. అవతల మనిషిని ఐదు నిమిషాల్లో తన మాటలతో బుట్టలో పడేస్తాడు. అందుకేనేమో ఇద్దరం ఒకేసారి ఉద్యోగాల్లో చేరినా, నేనేమో అద్దె ఇంట్లోనే కాలం గడుపుతుంటే, వాడు మాత్రం సొంత ఇల్లు కట్టుకొని, హీరో హోండా మీద తిరుగుతూ సెల్‌ఫోన్ మెయిన్‌టైన్ చేస్తూ యమా జల్సాగా ఉన్నాడు.

అయితే, వాడు చెయ్యని వ్యాపారం లేదు. ప్రవేట్ చిట్స్ మెయిన్‌టైన్ చేస్తుంటాడు. వాడి భార్యపేరు మీద ఎల్లైసీ ఏజన్సీ తీసుకొని పాలసీలు కట్టిస్తుంటాడు. ఓ ప్రైవేటు రెసిడెన్షియల్ స్కూల్ లో పార్ట్‌నర్‌గా ఉంటున్నాడు. ఈ మధ్యనే ఫైనాన్స్ కంపెనీ పెట్టి వడ్డీ వ్యాపారం కూడా చేస్తున్నాడని తెలిసింది. మరచిపోయా, రెసిడెన్షియల్ కార్పొరేట్ కాలేజీలకు ఏజంట్‌గా పనిచేస్తూ, కమీషన్ మీద విద్యార్థులను చేరుస్తుంటాడు. డబ్బు సంపాదించడానికి ఎన్ని మార్గాలున్నాయో అన్ని మార్గాలనూ ఉపయోగించుకుంటూ మనిషి బిజీబిజీగా తిరుగుతుంటాడు. ఇన్నిరకాల వ్యవహారాలతో వీడు స్కూల్‌కి ఎప్పుడు పోతాడో, పిల్లలకు పాఠాలు ఎప్పుడు చెబుతాడో నా కర్థం కాదు.

నేను రామారావు ఇంటికెళ్ళేసరికి వాడు ఇంట్లో లేడు. బయటికెళ్ళాడన్నయ్యా అని వాడి భార్య చెప్పింది. వీడు నాకెక్కడ దొరుకుతాడబ్బా! ఇంకెవరినైనా వెతుక్కుందామా అని ఆలోచిస్తూ వెనుతిరుగుతుండగా నా అదృష్టం బాగుండి రామారావు రానే వచ్చాడు.

వస్తూనే ''ఏవండోయ్! నాయుడుగారూ! ఏంటిలా వచ్చారు? చాలా రోజులకు గుర్తొచ్చామే మేము'' అన్నాడు నిష్ఠూరంగా.

ఒరే, నువ్వ నన్ను అంటున్నావట్రా! మూడు వ్యాపారాలూ, ఆరు ఆదాయా

లతో నువ్వు తీరిక లేకుండా తిరుగుతూ నింద నా మీద వేస్తున్నావ్రా'' అన్నాను.

''మాటకు మాట బదులు చెప్పడం నీకు చిన్నప్పటి నుండి ఉన్నదేగా! సరే బయటెందుకు, ఇంట్లోకెళ్ళి మాట్లాడుకుందాం రారా'' అంటూ ఇంట్లోకి తీసుకెళ్ళాడు.

''ఏమేవ్! మా నాయుడుగారొచ్చారు. బాగా స్ట్రాంగ్‌గా టీ పెట్టి తీసుకురా'' అంటూ పెళ్ళాన్ని కేకేశాడు.

''ఆ! ఇంకేంట్రా సంగతులు. ఈ మధ్య ఊరికి వెళ్ళొచ్చావా? మీ అమ్మా, నాన్నా అందరూ కులాసాగా ఉన్నారా?'' అంటూ ప్రశ్నల వర్షం కురిపించాడు. నేను అన్నిటికీ సమాధానాలు చెబుతుండగా 'టీ' వచ్చింది. టీ తాగుతూ మాటల్లో పడ్డాం.

డి.ఎ బకాయిల నుండి ఢిల్లీ రాజకీయాల దాకా మా కబుర్లు దొర్లుతున్నాయి. మాటల్లోపడి నేనొచ్చిన పని మరచిపోతానేమోనని, ముందు నేనొచ్చిన సంగతి చెప్పాను. ''దానికేంరా! ఇదిగో తీసుకో అంటూ పర్సులోంచి వెయ్యి రూపాయలు తీసిచ్చాడు. ''జీతం రాగానే ఇస్తానా'' అన్నాను. ''ఫరవాలేదులేరా! నీ దగ్గర వెసులుబాటు ఉన్నప్పుడే ఇవ్వు. అర్జంట్ ఏముంది'' అన్నాడు.

'సరే! ఇక నే వెళతానా' అంటూ లేవబోయాను.

'వెళ్ళవుగానిలేరా! ఒకే ఊళ్ళో ఉంటున్నా ఎప్పుడో గాని కలుసుకోం. అలా కలుసుకున్నప్పుడైనా తనివితీరా మాట్లాడుకోనీరా'' అంటూ చెయ్యి పట్టుకుని కూర్చోపెట్టాడు.

అలా ఇక మాటల్లో పడ్డాం. ఎక్కడికో వెళ్ళిపోయాం. మా ఊరు చిన్నతనం మా చిన్ననాటి గిల్లికజ్జాలు మా మిగతా స్నేహితుల ఊసులు అలా అలా ఎంతోసేపు మాట్లాడుకున్నాం. అలా మాట్లాడుకుంటున్నంత సేపూ మా ఊళ్ళోనే ఉన్నట్లుంది.

అలా మా మాటల మధ్యలో మాకు చిన్నప్పుడు ఒకటో తరగతి నుండి ఏడవ తరగతి వరకూ చదువు చెప్పిన సుందరయ్య మాస్టారి ప్రస్తావన వచ్చింది.

సుందరయ్య మాస్టారు నిజంగా చాలా మంచి టీచరు. పిల్లలను ఎంతో ప్రేమించేవాడు. పిల్లలను ఏనాడూ కొట్టి ఎరుగడు. మొండికేసే పిల్లలను కూడా మంచి మాటలతో తన దారికి తెచ్చుకొనేవాడు. ఊళ్ళోనే కాపురం ఉండేవాడు. స్కూల్ టైంలోనే కాకుండా మిగతా సమయంలో కూడా తన ఇంటి దగ్గర మాకు చదువు చెప్పేవాడు. అలా ఇంటి దగ్గర చదువు చెప్పినందుకు ట్యూషన్ ఫీజు ఇవ్వబోతే తీసుకునేవాడు కాడు. ''విద్య అనేది వ్యాపారం కాదురా! పిల్లలకు ట్యూషన్‌లు చెప్పి సంపాదించడానికి నిరుద్యోగులైతే ఏదో బ్రతుకు తెరువు కోసం ట్యూషన్‌లు చెప్పుకుంటే ఫరవాలేదు గాని, నాలాంటి గవర్నమెంట్ టీచర్లు నెలనెలా ప్రభుత్వం నుండి జీతం తీసుకుంటూ ట్యూషన్‌లు చెప్పడం, డబ్బులు సంపాదించడం క్షమించరాని నేరం. మీరు బాగా చదువుకొని బాగుపడండ్రా. అదే మీరు నాకిచ్చే ఫీజు. ముందు ముందు మీరు గొప్ప గొప్ప చదువులు చదివి మంచి ఉద్యోగాలు సంపాదించుకుని జీవితంలో స్థిరపడినాక, మీకు చిన్నప్పుడు చదువు చెప్పిన ఈ మాస్టార్ని ఒక్కసారైనా గుర్తుకు తెచ్చుకున్నారంటే, ఫలానా మాస్టారి వలన నేనివాళ ఇలా ఉద్యోగంలో ఉన్నాను అని తలచుకున్నారంటే, నేను నా ఉపాధ్యాయ వృత్తిలో విజయం సాధించినట్లే. కాబట్టి నా విజయం మీ చేతుల్లో ఉంది. మీరు గెలిచి నన్ను గెలిపించండ్రా'' అనేవాడు.

''ఒకసారి నాకు ఇరవై ఎక్కాలు రాక అవస్థపడుతుంటే ఒరేయ్, నువ్వు ఇరవై ఎక్కాలు ఎప్పుడు అప్ప చెబితే అప్పుడు నీకు పాయసం పెడతారా అని ఆశపెట్టి ఒక్క రోజులోనే నాచేత ఇరవై ఎక్కాలూ నేర్పించిన ఆ సంఘటన నేను మరచి పోలేనురా.''

''ఏమిట్రా! ఎక్కడికో వెళ్ళిపోయావ్'' అని రామారావు పిలిచేసరికి ''సుందరయ్య మాస్టారు గుర్తొచ్చేసరికి ఆయన మంచితనం, ఆయన మనతో ఎప్పుడూ అంటుండే మాటలు గుర్తొచ్చాయిరా. నిజంగా ఆనాడు ఆయన నేర్పిన క్రమశిక్షణ చెప్పిన చదువు వలననే పై చదువులు చదివి, ఉద్యోగంలో స్థిరపడి నన్నూ, నా కుటుంబాన్నీ పోషించుకుంటున్నానా. నిజంగా ఆయన నా పాలిటి మహానుభావుడురా'' అన్నాను.

''నీ సంగతి సరేరా, నా సంగతి చూడు. ఆ రోజుల్లో సుందరయ్య మాస్టారు గాని నన్ను పట్టించుకోకుండా ఉంటే, నా అన్నల్లాగా నేను కూడా ఇవాళ ఎద్దుముడ్డి పొడుచుకుంటూ బురదకయ్యల్లో తిరుగుతుండేవాణ్ణి. నేను 5వ తరగతిలో ఉన్నప్పుడు బడికిపోనని, చదువుకోనని మొండికేసి, తోపులో ఉన్న చింతచెట్టెక్కి కూర్చుంటే, నా దగ్గరకొచ్చి బ్రతిమాలి బుజ్జగించి చదువుకోరా, చదువుకుంటే నువ్వు బాగుపడతావురా అంటూ మంచి మాటలతో నచ్చచెప్పి కొట్టకుండా బడికి తీసుకెళ్ళి తన దగ్గరే కూర్చోపెట్టుకొని చదువు చెప్పేవాడు.

ఒకసారి నాకు ఇరవై ఎక్కాలు రాక అవస్థపడుతుంటే ఒరేయ్, నువ్వు ఇరవై ఎక్కాలు ఎప్పుడు అప్పచెబితే అప్పుడు నీకు పాయసం పెడతారా అని ఆశపెట్టి ఒక్కరోజులోనే నా చేత ఇరవై ఎక్కాలూ నేర్పించిన ఆ సంఘటన నేను మరచిపోలేనురా. తరవాత కూడా నాకు ఎంతో సాయంచేశాడు. ఏడో తరగతి పాసైన తరవాత నన్ను చదువు మానెయ్యమన్న మా నాన్నను ఒప్పించిన ఆయనే నన్ను ఎయిత్‌క్లాస్‌లో పామూరులో చేర్పించి వార్డెన్‌తో మాట్లాడి హాస్టల్ సీటు కూడా ఏర్పాటు చేశాడు. అలా ఆయన చలువ వల్లనే చదువు విలువ తెలిసి కష్టపడి చదివి ఇలా టీచర్‌నయ్యాను. ఆయనను నేను నా జీవితంలో మర్చిపోలేనురా. ఆయన నా పాలిటి దేవుడురా'' అంటూ చెప్పుకొస్తున్న రామారావు కళ్ళలో ఊరిన తడిని చూసి నేను చలించిపోయాను.

''సుందరయ్య మాస్టారు నిజంగా ధన్యుడురా.


## కాస్మటిక్ దంతవైద్యం




"పై ఫోటోలో చూశారా? వంకరపళ్ళతో ఎంత వికారంగా ఉన్నానో! అందుకే స్మైల్ డిజైనింగ్ చేయించుకున్నా. క్రింది ఫోటోలో చూడండి, కేవలం మూడు సిట్టింగులలో నన్ను ఎంత అందంగా మార్చేశారో!!"




స్పెషలిస్ట్ కామెంట్....


★ వంకరపళ్ళు చిరునవ్వును పాడుచేస్తాయి. నోరు తెరచి నవ్వగానే వికారంగా కనిపిస్తాయి.
★ వీటి వల్ల పెదవి ఆకారం కూడా మారి హెచ్చుతగ్గులుగా కనిపిస్తుంది.
★ వంకర పళ్ళున్న వారిలో చిగుళ్ళ జబ్బులెక్కువ. చాలా మందిలో నోటి దుర్వాసన ఓ కంప్లైంట్!
★ ఈ వంకర పళ్ళను రెండు మూడు సిటింగుల్లోనే సరిచేయగల టెక్నాలజీ, స్పెషలిస్ట్‌లు మా వద్ద ఉన్నారు.

## పార్థ దంతవైద్యశాల

స్కిల్ స్క్వేర్ కాంప్లెక్స్, టి.టి.డి. కళ్యాణ మండపం ప్రక్కన, లిబర్టీ సెంటర్, హిమాయత్ నగర్, హైదరాబాదు, ఫోన్:040-55991010, 23222200

ఆర్.టి.సి. బస్టాండ్ వెనుక, శ్రీనివాసం కాంప్లెక్స్ ఎదురుగా, పెద్దకాపు లేఔట్, తిరుపతి ఫోన్:0877-2250555, 2250105

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, వారి కుటుంబసభ్యులు మరియు రిటైరయిన వారి దంత చికిత్సల బిల్లులు రీఎంబర్స్‌మెంట్ చేయబడుతాయి. కేవలం గుర్తింపు ఉన్న వైద్యశాలలో చికిత్స చేసుకున్నప్పుడు!! అలా రాష్ట్ర ప్రభుత్వంచే గుర్తింపు పొంది, ప్రభుత్వం నిర్ణయించిన ఫీజులకే చికిత్స అందిస్తున్న వైద్యశాల "పార్థ"




ఆయన తన ఉపాధ్యాయ వృత్తిలో నూటికి నూరు మార్కులూ సాధించాడు. ఆయన ఆనాడు చెప్పినట్లు ఇవాళ మనం ఉద్యోగాల్లో స్థిరపడి ఇన్నేళ్ళ తరువాత కూడా ఆయనను గుర్తు చేసుకుంటున్నామంటే ఆయన తన వృత్తిలో సంపూర్ణ విజయం సాధించినట్లే'' అన్నాను.

''అవున్రా! నిజమే'' అన్నాడు రామారావు.

''మరి ఆయన శిష్యులమైన మనం కూడా ఉపాధ్యాయులమైనాం కదరా! మన వృత్తికి మనం న్యాయం చేస్తున్నామా? మన వృత్తిని మనం గౌరవిస్తున్నామా'' వాడి కళ్ళల్లోకి సూటిగా చూస్తూ అడిగాను.

ప్రశ్నార్థకంగా మారిన వాడి ముఖాన్ని చూసి, ''నువ్వు ఏవనుకోకుంటే నీకో విషయం చెప్పాలిరా'' అన్నాను.

''చెప్పరా'' అన్నాడు.

''నువ్వు ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా సర్వీసులో చేరిన ఈ పన్నెండేళ్ళలో, ఒక్కరోజైనా మనస్ఫూర్తిగా ఏవిద్యార్థికైనా చదువు చెప్పావా? వాడు బాగుపడాలని కోరుకుంటూ పాఠాలు నేర్పావా? నిజాయితీగా చెప్పరా'' అన్నాను.

''లేదురా'' అన్నాడు.

''ఒరేయ్! మనం చేపట్టిన ఉపాధ్యాయ వృత్తి ఎంత పవిత్రమైనదో నీకు తెలుసుకదరా. సమాజంలో ఏ ఉద్యోగికీ లేని గౌరవం మన ఉపాధ్యాయులకుంది. జిల్లా కలెక్టరయినా, ఆఖరికి దేశానికి ప్రధాన మంత్రి అయినా సరే, చిన్నప్పుడు తనకు చదువు చెప్పిన టీచరు కనబడితే నమస్కారం చెయ్యకుండా వెళ్ళడు. మరి అటువంటి ప్రతిష్ఠ కలిగిన మన ఉపాధ్యాయ వృత్తి ఈనాటి కొంతమంది ఉపాధ్యాయుల ప్రవర్తన వలన మసకబారుతోంది. వన్నె తగ్గుతోంది.

మొన్ననే పేపర్లో చూశాను. శ్రీకాకుళం జిల్లాలో ఒక టీచరు తన దగ్గర ఆరో తరగతి చదువుతున్న ఇద్దరు అమ్మాయిలను మాయమాటలతో లాడ్జికి తీసుకెళ్ళి, రూములో వాళ్ళచేత బీరు త్రాగించి, ఆ మైకంలో వాళ్ళతో వికృత కామకలాపాలు సాగిస్తుండగా, ఆ పిల్లలు తట్టుకోలేక ఏడుస్తుంటే, వాళ్ళ కేకలు విని లాడ్జివాళ్ళు ఆ అమ్మాయిలను కాపాడి, ఆ టీచర్‌ను పోలీసులకు అప్పగించారు.

ఇలాంటి వార్తలు వారానికోసారి పేపర్లో చూస్తూనే ఉంటాం. ఇలాంటి వార్తలు పత్రికల్లో వచ్చినప్పుడల్లా ప్రజల్లోకి వెళ్ళాలంటే గిల్టీగా ఉంటుంది. అంతెందుకు, ఒకప్పుడు బతకలేనివాడు బడిపంతులు అంటే ఇవాళ బతకనేర్చిన వాడు బడిపంతులు అంటున్నారు. కారణం ఇప్పుడు టీచర్లు చెయ్యని వ్యాపారాలు లేవు, నడపని రాజకీయాలు లేవు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారు. రానురాను టీచర్ల మీద ప్రజలకు విరక్తి, అసహ్యం కలిగే పరిస్థితులు వస్తాయేమో! అది తలుచుకుంటేనే భయంగా ఉందిరా'' అన్నాను.

''అవున్రా! నిజమే'' అన్నాడు రామారావు.

''మనం ఎలాగైతే ఈనాడు సుందరయ్య మాస్టారిని దేవుడని తలచుకుంటున్నామో, అలాగే భవిష్యత్తులో మన గురించి కూడా వందమంది విద్యార్థులు కాకపోయినా, ఒక్క విద్యార్థి అయినా ఫలానా రామారావు సార్ వలన నేను చదువుకొని బాగుపడ్డాను. ఫలానా నాయుడు సార్ వలన నేనివాళ ఉద్యోగంలో స్థిరపడినాను అని గుర్తు తెచ్చుకోవాలిరా. అప్పుడే మనం మన వృత్తిలో విజయం సాధించినట్లు. డబ్బు మాత్రమే మనిషికి సుఖాన్నిస్తుందంటేను, సంపాదనలోనే మనిషికి సంతృప్తి ఉందంటేనూ నేనొప్పుకోను. కాబట్టి నువ్వు ఇక నుండైనా నీ వ్యాపారాలు తగ్గించి, సరిగా బడికి వెళ్ళి పిల్లలకు నాలుగు అక్షరం ముక్కలు నేర్పరా. నువ్వు నేర్పిన అక్షరాలు వాళ్ళ జీవితాలకు దారి చూపుతాయేమో. నేనేదో నీకు నీతులు బోధిస్తున్నాననుకోకు. చనువు ఉండబట్టి చెప్పాను. నీ మనసును కష్టపెట్టి ఉంటే క్షమించరా'' అన్నాను.

''ఛఛ ఏమిట్రా ఆ మాటలు. నీకూ నాకూ మధ్య క్షమాపణలేమిట్రా ఫూల్! నన్ను ఏమైనా అనే హక్కూ, అధికారం నీకున్నాయ్. అయినా నువ్వేమన్నావ్! నా వృత్తిని, వృత్తి ధర్మాన్ని గుర్తు చేశావ్, అంతేకదా'' అన్నాడు.

అప్పటికే చాలా టైమ్ కావడంతో వాడి దగ్గర సెలవు తీసుకుని ఇంటికి బయలుదేరాను.

***

ఇది జరిగిన చాలా రోజుల తరువాత ఒకరోజు ఉదయాన్నే కూరగాయల కోసం మార్కెట్‌కు వెళ్లి పేపర్ చూస్తుండగా, జిల్లా ఎడిషన్‌లో ''పామూరు మండలంలోని రామాపురం (యస్.టి) ప్రాథమిక పాఠశాలలో 5వ తరగతి చదువుచున్న జయంపు కొండయ్య అను యస్.టి. విద్యార్థి, నవోదయ వారు 6వ తరగతి ప్రవేశానికి నిర్వహించిన పరీక్షలో జిల్లాలోనే 9వ ర్యాంకు సాధించినాడు. ఈ సందర్భంగా ఆ విద్యార్థికి, అతనికి శిక్షణ ఇచ్చిన ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీ పి. రామారావు గారికి అభినందనలు తెలుపుతున్నట్లు మం.వి. శాఖాధికారిగారైన శ్రీ పి.వి. రామిరెడ్డిగారు ఒక ప్రకటనలో తెలిపారు'' అన్న వార్త కనిపించింది.

నాకు ఎక్కడలేని సంతోషం వేసింది. ఎందుకంటే ఆ రామారావు నా ఫ్రెండ్ రామారావే. వాడు పనిచేసేది ఆ స్కూల్లోనే. ఆశయాలు అందరూ చెబుతారు కానీ కొంతమందే ఆచరిస్తారు అని నిరూపించావురా అని మనసులోనే వాడిని అభినందిస్తూ, నా కర్తవ్యం కూడా నాకు బోధపడినందున కూరగాయలతో ఇంటికి బయలుదేరాను.